# యువత తలుచుకుంటే రాజకీయాలే తలకిందులు

**శ్రీనివాస్ రాంటెంకి**
**- నీట్ పేపర్ లీకేజీ నిరసనల హోరు...**
**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా**
**- 'యూత్ పవర్' సత్తా ఏమిటో దేశానికి చాటిచెప్పిన 'జెన్-జీ' ఉద్యమం**

అగ్ని ధార న్యూస్ ,(బెల్లంపల్లి):

దేశాన్ని కుదిపేసిన నీట్ పేపర్ లీకేజీ కుంభకోణానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువత సాగించిన ఉప్పెనలాంటి పోరాటం విజయవంతమైంది. యువత పట్టుదల ముందు తలవంచిన కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. ఈ ఉద్యమ ఉధృతి కారణంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ చారిత్రాత్మక పరిణామంపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి హర్షం వ్యక్తం చేస్తూ, దేశ రాజకీయాలను తలకిందులు చేసే శక్తి ఒక్క యువతకే ఉందని గట్టిగా హెచ్చరించారు.

**పార్లమెంట్ ముట్టడి పిలుపుతో కదిలిన దేశం:**

నీట్ పేపర్ లీకేజీ బాధితులకు న్యాయం చేయాలని, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని యువత పార్లమెంట్ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ పిలుపునకు స్పందించి వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు, యువకులు ఉప్పెనలా కదిలారు. ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో బెంబేలెత్తిన కేంద్ర ప్రభుత్వం నిరసనకారులతో చర్చలు జరిపి డెడ్ లైన్ విధించింది. అయితే, ఆ గడువు ముగియకముందే కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం సంచలనంగా మారింది.

**సుప్రీంకోర్టు వ్యాఖ్యలపై 'జెన్-జీ' తిరుగుబాటు:**

ఇటీవల సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి (సిజెఐ) చేసిన వ్యాఖ్యలే ఈ 'జెన్-జీ' (జెన్ జీ) ఉద్యమానికి ప్రధాన కారణంగా శ్రీనివాస్ రాంటెంకి విశ్లేషించారు. "యువత బద్ధకస్తులుగా, బొద్దింక పురుగుల్లా తయారయ్యారు" అంటూ వచ్చిన విమర్శలను యువత తీవ్రంగా తీసుకున్నదని, తమ సత్తా ఏమిటో ఈ పోరాటం ద్వారా నిరూపించుకున్నారని ఆయన అన్నారు.

**"యూత్ పవర్ ఈస్ నేషనల్ పవర్" ---**

యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని ఈ



ఉద్యమం మరోసారి రుజువు చేసింది. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ బాధ్యతను విస్మరిస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

# శ్రీగంధం పేరుతో సిరుల వల?

**అంజనీపుత్ర రియల్ ఎస్టేట్‌పై సందేహాల వెల్లువ**
**ప్లాట్లు, రోడ్లు, రిజిస్ట్రేషన్లు, లాభాల హామీలపై ప్రశ్నలు...**
**అధికారుల విచారణకు డిమాండ్**

అగ్ని ధార న్యూస్ ,(ప్రత్యేక ప్రతినిధి)

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో ఆకర్షణీయమైన ప్రకటనలతో పెట్టుబడిదారులను ఆకట్టుకునే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో 'అంజనీపుత్ర రియల్ ఎస్టేట్' సంస్థ చేపడుతున్న వెంచర్లు, శ్రీగంధం సాగు పేరుతో ఇస్తున్న హామీలు, ప్లాట్ల విక్రయ విధానంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజల్లో వ్యక్తమవుతున్న సందేహాలకు సంస్థ నుంచి స్పష్టమైన వివరణ రాకపోవడంతో వివాదం మరింత ముదురుతోంది.

**15 ఏళ్లలో కోట్ల ఆదాయం...?**


ప్లాట్ కొనుగోలు చేసిన వారికి శ్రీగంధం మొక్కలు నాటి, వాటి నిర్వహణను సంస్థే చేపడుతుందని, 15 ఏళ్ల తర్వాత భారీ ఆదాయం వస్తుందని ప్రచారం చేస్తోంది. అయితే ఇప్పటివరకు ఈ విధానంలో విజయవంతంగా చెట్లు విక్రయించి పెట్టుబడిదారులకు లాభాలు అందించిన వివరాలు బహిరంగంగా వెల్లడించలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**వ్యవసాయ భూముల్లోనే ప్లాట్లు?**

వ్యవసాయ భూములుగానే రిజిస్ట్రేషన్ చేస్తూనే, అదే భూమిలో 30 అడుగుల రోడ్లు, వెంచర్ సౌకర్యాలు చూపిస్తూ ప్లాట్లు విక్రయించడం ఎలా సాధ్యమవుతోందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. లేఅవుట్ అనుమతులు, రోడ్ల యాజమాన్యం, రెవెన్యూ రికార్డులపై స్పష్టత లేకపోవడం కొనుగోలుదారుల్లో ఆందోళన కలిగిస్తోంది.

**డాక్యుమెంట్లలోనూ గందరగోళం**

కొన్ని రిజిస్ట్రేషన్ పత్రాల్లో ప్లాట్ యజమాని పేరు ఒకరిది కాగా, పక్కనే రోడ్డు భూమి మాత్రం మరో వ్యక్తి పేరుతో నమోదై ఉండటం గమనార్హంగా మారింది. భవిష్యత్తులో రోడ్డు




భూమిపై వివాదాలు తలెత్తితే బాధ్యత ఎవరిదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**శ్రీగంధం సాగుపై నిపుణుల అభిప్రాయం**

వ్యవసాయ నిపుణుల ప్రకారం శ్రీగంధం సాగుకు అనువైన భూసారం, వాతావరణం, దీర్ఘకాల నిర్వహణ అవసరం. నాణ్యమైన గుండెకట్ట ఏర్పడేందుకు 12 నుంచి 15 సంవత్సరాల సమయం పడుతుంది. అందువల్ల భారీ లాభాల హామీలను శాస్త్రీయంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు.

**అధికారులు స్పందించాలనే డిమాండ్**

వెంచర్ల చట్టబద్ధత, రిజిస్ట్రేషన్ విధానం, లేఅవుట్ అనుమతులు, రోడ్ల యాజమాన్యం, శ్రీగంధం నిర్వహణ ఒప్పందాలపై రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలు సమగ్ర విచారణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

**కొనుగోలుదారులకు సూచనలు**

భూమి కొనుగోలు చేసే ముందు సంబంధిత లేఅవుట్ అనుమతులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, రెవెన్యూ రికార్డులు, రోడ్ల యాజమాన్య వివరాలు, న్యాయ నిపుణుల అభిప్రాయం తప్పనిసరిగా పరిశీలించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఐఎఫ్ఎస్‌కు ఎంపికైన శశాంక్‌కు ఘన సన్మానం

**'ది బుద్ధ అండ్ హిస్ ధమ్మ' ప్రతి విద్యావంతుడు చదవాలి**
**: బిఎస్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాస రాజయ్య**

అగ్ని ధార న్యూస్,(రామగుండం):

ఎన్టీపీసీ కృష్ణానగర్‌కు చెందిన పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు దహేగామా ఉమామహేశ్వరరావు, నాగలక్ష్మి దంపతుల కుమారుడు దహేగామా శశాంక్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)కు తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక కావడం పట్ల స్నేహ సాహితీ గ్రంథాలయంలో ఆదివారం ఘన సన్మాన సభ నిర్వహించారు. గ్రంథాలయ చైర్మన్ ఏలేశ్వరం వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మాస రాజయ్య, సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న తదితరులు శశాంక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన 'ది బుద్ధ అండ్ హిస్ ధమ్మ' గ్రంథాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా మాస రాజయ్య మాట్లాడుతూ



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆధునిక భారత నిర్మాణానికి అందించిన మూడు అపూర్వ రచనల్లో భారత రాజ్యాంగం, హిందూ కోడ్ బిల్లు, 'ది బుద్ధ అండ్ హిస్ ధమ్మ' గ్రంథాలకు విశిష్ట స్థానం ఉందన్నారు. భారతదేశం ప్రబుద్ధ భారతంగా, సమానత్వ సమాజంగా రూపుదిద్దుకోవాలంటే బౌద్ధ ధర్మ సూత్రాలను ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

అంబేద్కర్ సాహిత్యంలో 'ది బుద్ధ అండ్ హిస్ ధమ్మ' అత్యంత విలువైన గ్రంథమని, ప్రతి విద్యావంతుడు తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకమని అన్నారు. యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సమాజ సేవకు అంకితభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ, సమతా ఫౌండేషన్, సమతా సైనిక దళ్ ప్రతినిధులు, సాహితీ వేత్తలు, సామాజిక కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొని శశాంక్‌కు అభినందనలు తెలిపారు.

# ఆదివరాహస్వామిని దర్శించుకున్న రామగుండం సీపీ అంబరి కిషోర్ ఝా..

అగ్నిధార న్యూస్ కమన్పూర్

కమాన్పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామినీ దర్శించుకున్న సీపీ అంబరి కిషోర్ ఝా ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు ఆలయ పాలక వర్గం ఆయనకు ఘన స్వాగతం పలికారు, ఆలయ పూజారులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు



## తబితా ఆశ్రమంలో ఆషాఢ గోరింటాకు వేడుకలు



**ఘనంగా**
**ఆశ్రమ బాలికలతో కలిసి సంబరాలు..**
**సహజ గోరింటాకే ఆరోగ్యానికి మేలు**
**: వక్తలు**

అగ్నిధార న్యూస్,( రామగుండం):

పెద్దపల్లి జిల్లా రామగుండంలోని తబితా ఆశ్రమంలో ఆదివారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు వేడుకలను ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని బాలికలకు మహిళలు గోరింటాకు పెట్టి ఆషాఢ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరిపారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక మహిళలు, శ్రీ సీతారామ సేవా సమితి ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం మన సంస్కృతి, సంప్రదాయంలో భాగమని పేర్కొన్నారు. సహజ గోరింటాకు చర్మ ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు శరీర వేడిని తగ్గించి, అందాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. తలకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల చుండ్రు నివారణకు కూడా ఉపయోగపడుతుందని చెప్పారు. కృత్రిమ రసాయనాలతో తయారయ్యే కోన్లకు బదులుగా సహజ గోరింటాకును వినియోగించడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని సూచించారు. అనంతరం ఆశ్రమంలోని బాలికలకు రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, తబితా ఆశ్రమ నిర్వాహకులు విమల, విరేందర్, లెనిన్ శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మధుసూదన్ రాజ్ ఆశయాల సాధనకు కార్మికులు కృషి చేయాలి



**ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్ పిలుపు**

అగ్నిధార న్యూస్,( రామగుండం):

కామ్రేడ్ మధుసూదన్ రాజ్ ఆశయాలను సమున్నతంగా ఎత్తిపట్టుతూ బలమైన విప్లవ కార్మిక ఉద్యమాన్ని నిర్మించడమే ఆయనకు నిజమైన నివాళి అని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్ పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని తిలక్‌నగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో వ్యవస్థాపక సభ్యుడు కామ్రేడ్ మధుసూదన్ రాజ్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గ పోరాటాల్లో కామ్రేడ్ మధుసూదన్ రాజ్ (మదన్న) పాత్ర చిరస్మరణీయమని అన్నారు. గోదావరిలోయ నుంచి దూన్ లోయ, ములుగు అడవుల వరకు విప్లవ పోరాటాల విస్తరణలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

భోపాల్ విషవాయు దుర్ఘటన అనంతరం దేశవ్యాప్తంగా జరిగిన ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని, అనంతరం సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో 1995 జూలై 26న హైదరాబాద్ అశోక్‌నగర్‌లోని అరుంధతి నగర్ వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆయనను హతమార్చారని ఆరోపించారు. కామ్రేడ్ మధుసూదన్ రాజ్ ఆశయ సాధన కోసం కార్మికులు, ప్రజలు పోరాటాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం కామ్రేడ్ మధుసూదన్ రాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దాముఖ లక్ష్మణ్, జిల్లా నాయకులు ఇ. రాజేందర్, యతిరాజు శ్రీనివాస్, భూసిపాక దేవన్న, ఐలయ్య, మహిపాల్ రెడ్డి, ఆనంద్, ఇల్లేందుల ముత్తన్న, ఇ. రాయపోచన్న, రమేష్, పీఓడబ్ల్యూ నాయకురాళ్లు తిరుమల, భూసిపాక సుశీల తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు నాటే కూలీలపైకి దూసుకెళ్లిన కారు

అగ్నిధార న్యూస్
మహమ్మదాబాద్/గండీడ్:



గండీడ్ మండలంలోని కొంరెడ్డిపల్లి--అంచన్పల్లి గ్రామాల మధ్య జాతీయ రహదారి--167పై ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రహదారి పక్కన చెట్లను నాటుతున్న కూలీలపైకి ఓ కారు అదుపుతప్పి దూసుకెళ్లడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లాకు చెందిన కూలీలు జాతీయ రహదారి వెంట మొక్కలు నాటే పనులు నిర్వహిస్తుండగా, కొంరెడ్డిపల్లి వైపు నుంచి వచ్చిన ఓ కారు అజాగ్రత్తగా అదుపుతప్పి పనులు చేస్తున్న కూలీలను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కూలీల కాళ్లు, చేతులు, నడుము భాగాల్లో తీవ్ర గాయాలై, ఎముకలు విరిగినట్లు సమాచారం. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి, క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. క్షతగాత్రుల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# సాహూ మహారాజ్ విగ్రహాన్ని గోదావరిఖనిలో ఏర్పాటు చేయాలి

**బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన మహనీయుడు వక్తలు**

**రిజర్వేషన్స్ డే సందర్భంగా జయంతి వేడుకలు**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

దేశంలోనే తొలిసారిగా తన కొల్హాపూర్ సంస్థానంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసి సామాజిక న్యాయానికి బాటలు వేసిన మహనీయుడు ఛత్రపతి సాహూ మహారాజ్ అని పలువురు వక్తలు కొనియాడారు. రిజర్వేషన్స్ డే సందర్భంగా ఆదివారం గోదావరిఖనిలోని తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించిన సాహూ మహారాజ్ జయంతి కార్యక్రమంలో వారు మాట్లాడారు. హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేష్, అంబేద్కర్ వాది మంతెన మధు మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సాహూ మహారాజ్ రిజర్వేషన్ విధానాన్ని అమలు చేశారని తెలిపారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు ఆర్థికంగా అండగా నిలిచి ఆయన విద్యాభ్యాసానికి సహకరించిన మహనీయుడు సాహూ మహారాజేనని గుర్తు చేశారు.

**విగ్రహం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**



గోదావరిఖని పట్టణంలో ఛత్రపతి సాహూ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఏఐటీయూసీ, డీఎస్పీ, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, మేయర్ మహంకాళి స్వామికి విజ్ఞప్తి చేశారు. సాహూ మహారాజ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెగడపల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంపెల్లి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇరుగురాల కృష్ణయ్య, ఏఐటీయూసీ నాయకుడు కందుకూరి రాజారత్నం, ఆకునూరి బాలంకుస్, బూడిద సమ్మయ్య, బూడిద మహేందర్, పుల్లూరి మహేందర్, ఎం.ఏ. కరీం, శనిగారపు చంద్రశేఖర్, పొనుగంటి రాజనర్సు, శనిగారపు రామస్వామి, జనగామ శంకర్, శనిగారపు పోచయ్య, కనకం గణేష్, పంజా అశోక్, కోరే శంకర్, కలువల రాజేశం, దొమ్మటి శేఖర్, రామగిరి రమేష్, కల్వల మహేందర్, పెరిక రవి, బొంకూరి పవన్ కుమార్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

**అగ్నిధార న్యూస్‌మహమ్మదాబాద్/గండీడ్:**

ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు తీరు బలహీనంగా ఉందని ఈ చట్టాన్ని పటిష్టంగా అమలపరిచేందుకు ప్రభుత్వ యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (సివి.ఎమ్.సి) డిమాండ్ చేసింది.

గండీడ్ మండల కేంద్రం జిల్లా పరిషత్ పాఠశాలలో సి.వి.ఎంసి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ దళిత ఆదివాసి ప్రజాసంఘాల ప్రతినిధులు, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు తీరుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సిటిజన్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ ఈ.రాములు అడ్వకేట్ మాట్లాడుతూ అట్రాసిటీ చట్టం మరియు నియమ నిబంధనలకు నకు కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తుందని ఈ నేపథ్యంలో చట్టాన్ని కాపాడుకోవాలసిన ఆవశ్యకత ఉందని, అట్రాసిటీ చట్ట నియమ నిబంధనలు ప్రతిపాదించిన సవరణల నివేదికను రూల్స్ ను సవరించడానికి కేంద్ర ప్రభుత్వంఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీకి అందిస్తామని అన్నారు.. అట్రాసిటీ బాధితులకు చట్టం పూర్తి రక్షణ కవచంగా ఉండాలని ఆ లక్ష్యంతో మండల స్థాయిలో ఏర్పడిన సివిఎంసి కృషి చేయాలని సమావేశం ఆకాంక్షించింది. అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులో సి.ఆర్.పి.సి 41 ఏ నోటీసులను ఇవ్వకుండా నిందితులను రిమాండ్కు పంపించాలని, ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్రస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ



సమావేశాలు సంవత్సరానికి రెండుసార్లు విధిగా నిర్వహించి చట్టం అమల స్ఫూర్తిని కాపాడాలని జిల్లా , రెవెన్యూ సబ్ డివిజన్ స్థాయి లో వి మానిటర్ కమిటీలు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం 7 రోజుల్లో అందించాలని స్పెషల్ కోర్టు లో పర్మినెంట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను నియమించాలని, బాధితులకు సాక్షులకు విచారణ సమయం లో ప్రయాణ, వేతన భత్యం లు చెల్లించాలని , ప్రతి జిల్లాలో స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని తీర్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ సి.ఆనంద్, మద్దూరి భీమమ్మ,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న,ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,మండల కో ఆర్డినేటర్ చిన్నయ్య ,మండల కన్వీనర్ వివేకానంద్, గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నబాద్ వెంకటయ్య, డి బిఎఫ్ నాయకులు కొండాపూర్ చెన్నయ్య, కెవిపిఎస్ గండీడ్ మండల అధ్యక్షులు కర్రె మహేందర్, మల్లాపూర్ వెంకటయ్య, గోపికృష్ణ, శంకరమొల్ల కృష్ణయ్య, కర్రె మల్లేష్,హనుమయ్య, కొప్పుల నరసయ్య,గండీడ్ మండల కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు హస్నబాద్ చంద్రయ్య,చిట్లపల్లి మల్కయ్య, బాలయ్య, అమృతమ్మ, బాలకిష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ క్రీడ పోటీలు




**విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ అనిత మల్లేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండ పల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామంలో నిర్వహించిన ఇషా గ్రామోత్సవం రంగారెడ్డి జిల్లాస్తాయి వాలీబాల్ పోటీలను గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ డి వై ఎస్ ఓ స్వర్ణలత మహేశ్వరం ఎ సి పి జానకి రెడ్డి మాజీ డ్ ఎస్ డి ఓ వెంకటేశ్వర్లు తలకొండపల్లి సిఐ జానకి రాంరెడ్డి పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ టోర్నమెంట్ లో 32 జట్లు పాల్గొనగా మొదటి బహుమతి 10,000 దేవుని పడకల్ జట్టు కైవసం చేసుకోవడం జరిగింది. రెండవ బహుమతి 7000 పడకల్, మూడవ బహుమతి 5000 పాపిరెడ్డి గూడ, నాల్గవ బహుమతి 3000. ఆకుతోటపల్లి సాధించాయి ఇక్కడ గెలుపొందిన మొదటి రెండవ జట్లు త్వరలో హైదరాబాద్ లో జరగబోయే రాష్టస్తాయి పోటీలలో పాల్గొంటాయి అని సర్పంచ్ అనిత మల్లేష్,వాలీబాల్ యూత్ ప్రెసిడెంట్ పులిజాల మహేష్ గౌడ్ తెలిపారు ఈ సందర్బంగా సర్పంచ్ అనిత మల్లేష్ మాట్లాడుతూ,క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ ఉంటుంది అని యువత చదువుతో పాటు క్రిడ లో రాణించాలని వారు అన్నారు.కార్యక్రమంలో ఇషా వాలంటీర్లు పడకల్ మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్, మరియు శంకర్ నాయక్, మాజీ ఎంపీటీసీ కడమోని రవి మాజీ ఉపసర్పంచ్ రాజమోని తిరుపతి గారు వార్డు సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# లక్ష్మి నరసింహా స్వామీ ఆశీస్సులు మాజీ ఎంపీపీ పై ఎల్లప్పుడూ ఉండాలి



**శ్రీనివాస్ యాదవ్ నీ ఆశీర్వదించిన అర్చకులు శ్రీనివాస్ మూర్తి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొశీడ పల్లి మండలంలో మాజీ ఎంపీపీ సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు.శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మద్దతుదారులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ?లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం లో శ్రీనివాస్ యాదవ్ ఆయురారోగ్యాలతో,ఉండాలని పూజలు చేసి సంతోషంగా ఉండాలని కోరుకుంటూ స్థానిక ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండ్ల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ?ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ, సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీపీగా ప్రజలకు అందించిన సేవలు అపారమైనవి. పదవిలో ఉన్నా, లేకపోయినా ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమించే గొప్ప నాయకుడు ఆయన. వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ప్రజాసేవలో ముందంజలో ఉండాలని ఆకాంక్షిస్తున్నాం. ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాధ్యక్షులు, ముఖ్య నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ఇన్చార్జిగా గాండ్ల మోహన్

**అగ్నిధార న్యూస్ కమన్పూర్**



ముత్తారం మండలం సమగ్ర ఓటర్ ప్రత్యేక సవరణ ఇంచార్జిగా కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ ను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ నియమించడం జరిగింది . ఏఐసీసీ ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమాన్ని దేశంలోనే ప్రతిష్టాత్మకంగా తీసుకొని అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కు కోల్పోకుండా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొని పార్టీ బి ఎల్ ఏ లు కార్యక్రమంలో పాలుపంచుకొని బూతులోని ఓటర్లు ప్రభుత్వం ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించి ఫారమ్స్ నింపి ఆన్లైన్ చేయడంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు నాయకులు కార్యకర్తలు బిఎల్ఎలు పాలుపంచుకొని 100 శాతం ఈ ప్రోగ్రాం ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఇన్చార్జిలింగ్ నియమించడం జరిగింది తనకు కల్పించిన ఈ అవకాశం పట్ల పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తానని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆగి ఉన్న క్రేన్ ను ఢీకొన్న బైక్.. ఒకరు మృతి



**ప్రమాదానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటాశీ ఎస్ ఐ కురుమూర్తి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి: జడ్చర్ల--కోదాడ జాతీయ రహదారిపై నో పార్కింగ్ ప్రాంతంలో నిలిపిన క్రేన్ కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన విషాద ఘటన కల్వకుర్తి పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వంగూర్ మండలం కోనేటిపురం గ్రామానికి చెందిన శ్రీరామదాసు సాయి కుమార్ (27) వృత్తిరీత్యా గోల్డ్‌స్మిత్. ప్రస్తుతం కుటుంబంతో కలిసి కల్వకుర్తి పట్టణంలో నివాసముంటూ బంగారు ఆభరణాల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. శనివారం సాయంత్రం వ్యాపార పనుల నిమిత్తం తన బుల్లెట్ బైక్ (టీజీ 31ఏ 1918)పై వంగూర్ మండలానికి వెళ్లిన సాయి కుమార్, అర్ధరాత్రి అనంతరం తిరిగి కల్వకుర్తికి వస్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. జడ్చర్ల--కోదాడ జాతీయ రహదారిపై కన్యకా పరమేశ్వరి ఆలయం కమాన్ సమీపంలో నో పార్కింగ్ ప్రాంతంలో నిలిపి ఉంచిన క్రేన్ (టీజీ 31 9105) వెనుక భాగాన్ని బైక్ బలంగా ఢీకొట్టాడు. అర్ధరాత్రి కావడం, క్రేన్ సరిగా కనిపించకపోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో సాయి కుమార్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబానికి అండగా ఉన్న కుమారుడు అకాల మరణం చెందడంతో తల్లి జయమ్మ కన్నీరుమున్నీరుగా విలపించారు. నిబంధనలకు విరుద్ధంగా నో పార్కింగ్ ప్రాంతంలో క్రేన్ నిలిపివేయడమే తన కుమారుడి మృతికి కారణమని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు క్రేన్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.తోటి మిత్రుడు మరణించడం పై తీవ్ర విషాదంలో మునిగిపోయిన స్నేహితులు బంధువులు..

# వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని శివుడికి ప్రత్యేక పూజలు



**సుర సముద్రం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన కౌన్సిలర్ పాపిశెట్టి రాము**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేసిన ప్రముఖ సంఘసేవకులు, అరవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని సుర సముద్రం వద్ద శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో, శృతిలయ కల్చర్ చిత్తరంజన్ దాస్, శ్రీను నాయక్, వడ్డేమోని శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు వాల్మికులకు అందే విధంగా కృషి చేయాలి

**ఛైర్మన్ గట్టు తిమ్మప్ప తో చర్చించిన గుజ్జుల మహేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తెలంగాణా వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప వైస్ చైర్మన్ నగేష్ అధ్యక్షతన హైదరాబాద్ లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ పాల్గొని వాల్మీకి బోయల కోసం ప్రభుత్వం నుండి వచ్చే వివిధ పథకాల మరియు ముఖ్య అంశాలపైన చర్చించడం జరిగింది ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ వాల్మీకి సంఘం నాయకులు తది తరులు పాల్గొన్నారు.

